

మనం
కడప | అన్నమయ్య

## చమర్తిని కలిసిన ఒంటిమిట్ట టిడిపి నాయకులు



రాజంపేట జూన్ 20(మనంన్యూస్) రాజంపేట నియోజకవర్గం తెదేపా ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజుని ఒంటిమిట్ట గ్రామ నాయకులు డాక్టర్ కృష్ణ మాడ శ్రీనివాసులు, గజ్జల అనంతయ్య ఇతర నాయకులతో కలవడం జరిగింది. ఇందులో భాగంగా ఒంటిమిట్ట గ్రామ రాజకీయాల పై చర్చించడం జరిగింది. గత ఎన్నికలలో కృష్ణ రాయల్ గారి ఆద్వర్యం లో కష్టపడి పని చేయడం జరిగిందని, పార్టీలో జరుగుతున్న అన్ని విషయాలు గమనిస్తున్నామని, రాబోయే ఎన్నికల్లో అందరం సమష్టిగా తెలుగుదేశం జెండా ఎగురవేస్తామని తెలియచేయడం జరిగింది. ఒంటిమిట్ట అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని తెదేపా ఇంచార్జి చమర్తి జగన్మోహన్ రాజుగారు తెలియచేశారు.

# రైతుల అభివృద్ధి - సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం - తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు








### అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ కార్యక్రమానికి హాజరైన - చమర్తి జగన్ మోహన్ రాజు

### చెయ్యేరు ప్రగతి తోరణం కింద అన్నమయ్య ప్రాజెక్టు 6 గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తాం - చమర్తి జగన్ మోహన్ రాజు

### అన్నమయ్య ప్రాజెక్టు బాధితులను ఆదుకుంటాం - చమర్తి

రాజంపేట మనం న్యూస్ జూన్ 20
రైతుల కష్టాలను గుర్తించి,వారి సమస్యలను దూరం చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు.
శనివారం నాడు రాజంపేట మండలం/మందపల్లె గ్రామం నందు పర్యటిస్తూ అన్నదాత - సుఖీభవ పీఎం కిసాన్ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ అధికారులు పార్టీ ముఖ్య నాయకులతో కలిసి చమర్తి జగన్ మోహన్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ రైతుల అభివృద్ధి/సంక్షేమాన్ని కాంక్షించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని జగన్ మోహన్ రాజు తెలియజేశారు.
అదేవిధంగా ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలలో భాగంగా ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయంగా ప్రతి ఏటా ఆర్థిక చేయూతను అందిస్తుందన్నారు. అంతేకాకుండా ఆయన మాట్లాడుతూ వ్యవసాయమే గ్రామీణ వ్యవస్థకు వెన్నెముక అని,అందుకే కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత నిస్తుందన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి నీటి చుక్కను సద్వినియోగం చేసుకుంటూ వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని జగన్ మోహన్ రాజు తెలియజేశారు. అర్హులైన ప్రతి రైతు కుటుంబానికి నేరుగా ప్రభుత్వం ?7,000 వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తుందని, రాజంపేట నియోజకవర్గ వ్యాప్తంగా .18,66,000,00 రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. అంతకుముందు రైతులకు మెగా చెక్కును అందజేసి, అక్కడ ఏర్పాటుచేసిన పలు రకాల స్టాల్స్ ను జగన్ మోహన్ రాజు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఇన్చార్జ్ ఏడీ మల్లికార్జున/బిటీఏమ్ సుబ్రహ్మణ్యం/ఎంపీడీవో వరప్రసాద్/రాష్ట్ర డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు/ మార్కెట్ కమిటీ చైర్మన్ సుబ్బ నరసయ్య నాయుడు/ వైస్ చైర్మన్ చెంగల్ రాయుడు/ మాజీ రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్ /మండల అధ్యక్షులు రమేష్ నాయుడు/ గజ్జల నరసింహారెడ్డి/ మండల ప్రధాన కార్యదర్శి జి.వి సుబ్బారాజు/ టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్/నందలూరు సింగల్ విండో చైర్మన్ పసుపులేటి ప్రవీణ్ కుమార్/ సింగల్ విండో డైరెక్టర్లు పరుశు రాం నాయుడు/ రెడ్డి శేఖర్ గౌడ్/ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎద్దుల సాగర్/ఒంటిమిట్ట సీనియర్ నాయకులు ఎస్వీ రమణ/ బొబ్బిలి రాయుడు/సీనియర్ నాయకులు దాసరి కళాధర్/మందా శ్రీనివాసులు/ మాజీ సర్పంచ్ కసిరాజు/కొండపల్లి సీనియర్ నాయకులు నాగరాజు/ జట్టి గిరిధర్/మునగాల కమలాకర్/ పసుపులేటి చంద్రశేఖర్ / అరుణాచలం/ విజయ్ కుమార్ రాజు/ అబ్బయ్య రాజు/ భీమరాజు/ తదితర పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# ఉక్కు కర్మాగార నిర్మాణ పనులకు త్వరలో ముహూర్తం

### జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి

### జేఎస్ డబ్ల్యూ గ్రూప్స్ ప్రతినిధులతో కలిసి స్థల పరిశీలన

జమ్మలమడుగు, జూన్ 20 , మనం న్యూస్
రాయలసీమ ప్రజల కల నెరవేర్చే దిశగా.. అతి త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మాణ పనుల ప్రారంభానికి రంగం సిద్ధం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. జమ్మలమడుగు నియోజకవర్గ పరిధిలోని సున్నపురాళ్ళ పల్లె వద్ద జేఎస్ డబ్ల్యూ గ్రూప్స్ ఆధ్వర్యంలో ఉక్కుకర్మాగారం నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టనున్న ప్రాంతాన్ని.. శనివారం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి... జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఆ కంపెనీ ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జమ్మలమడుగు నియోజకవర్గం సున్నపురాళ్ల పల్లెలో.. ఈ ప్రాంతవాసుల కలను సాకారం చేసే దిశగా అతి త్వరలోనే ఉక్కు కర్మాగార నిర్మాణం తొలిదశ నిర్మాణ పనులకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టనుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఉక్కు పరిశ్రమ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసే దిశగా ఏర్పాట్లను చేపడుతున్నట్లు తెలిపారు. సంబంధిత సన్నాహక ఏర్పాట్లలో భాగంగా.. ముఖ్య మంత్రి రాక కోసం ప్లాంట్ సైట్ ప్రాంతంలోని హెలిపాడ్ల స్థితిగతులను, ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని రకాల మౌలిక సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలకు సంబంధించి జిల్లా ఎస్పీ, జేఎస్ డబ్ల్యూ యాజమాన్య ప్రతినిధులు, సంబందిత అధికారులతో సమీక్షించడం జరిగిందన్నారు. ఈ కర్మాగారం నిర్మాణం కార్యరూపం దాల్చితే.. జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందివ్వడం, వేలాది మంది యువతకు మెండైన ఉపాధి, ఉద్యోగ అవకాశాలు అందనున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జేఎస్డబ్ల్యు స్టీల్స్ ప్లాంట్ హెడ్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రాజేష్ పూరి, బిజినెస్ హెడ్ వైస్ ప్రెసిడెంట్ యోగేష్ బేడీ, టెక్నీకల్ హెడ్ పురుషోత్తం ప్రసాద్, లైజనింగ్ కార్పోరేట్ హెడ్ కనకరావు, హెచ్ఆర్ హెడ్ ఏ. సుదర్శన్, ప్రాజెక్టు హెడ్ షేక్ నూరుల్, ఆర్డీవో శిరీష, ఎపి ఐఐసి జెడ్ఎం శ్రీనివాస మూర్తి, ఇండస్ట్రీస్ జీఎం చాంద్ బాషా, రెవెన్యూ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నారా భువనేశ్వరి జన్మదినోత్సవ సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు

### రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఐదు మండలాల ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు





రైల్వే కోడూరు, జూన్ 20, మనం న్యూస్
తిరుపతి జిల్లా రైల్వే కోడూరు మండల పరిధిలోని స్థానిక రాఘవ రాజాపురం టిడిపి నియోజకవర్గ పార్టీ కార్యాలయం నందు రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇన్చార్జి మరియు కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి , టిడిపి యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ ఎర్రగుండ్ల జయప్రకాష్ ల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి శ్రీమతి నారా భువనేశ్వరి జన్మదినోత్సవ సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్ట్ వారి సౌజన్యంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రక్తదాన శిబిరంలో రైల్వే కోడూరు నియోజకవర్గ ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం ముక్కా రూపనంద రెడ్డి వారి సతీమణి ముక్కా వరలక్ష్మి లు సంయుక్తంగా కూటమి నాయకులతో కలిసి కేక్ కటింగ్ చేసి నారా భువనేశ్వర్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ శ్రీమతి నారా



భువనేశ్వరి కృషి, పట్టుదలతో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ గా నేడు సేవలందిస్తూ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 4 పర్యాయాలు ముఖ్య మంత్రి కావడంలో కీలకపాత్ర పోషించిన ఆదర్శ మహిళగా ఆమె కీర్తింపబడ్డారని, నారా చంద్రబాబు నాయుడు గారు జైలుకు వెళ్లిన సమయంలో రాష్ట్రమంతా తిరిగి పార్టీ నాయకులకు కార్యకర్తలకు భరోసానిస్తూ ప్రజలకు మేమున్నామంటూ భరోసా నిచ్చి ఎన్నో సేవలందించారని ఆమె సేవలను కొనియాడుతూ, పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు తనదైన శైలిలో సేవలందిస్తూ అటు కుటుంబం, ఇటు సమాజ సేవకు ప్రాధాన్యత ఇస్తూ ముందుకు కొనసాగుతున్న నారా భువనేశ్వర్ కి రైల్వే కోడూరు నియోజకవర్గ ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు తరపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి ముక్కా వరలక్ష్మి మాట్లాడుతూ ఓ మహిళగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి నేడు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్‌కు ట్రస్టీగా సేవలందిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శ్రీమతిగా ప్రజల్లో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సుస్థిరం చేసుకున్న మహోన్నతమైన మహిళగా పేరు ప్రఖ్యాతలు గడిచారని తెలియజేసుకుంటూ, నారా భువనేశ్వర్ జన్మదినోత్సవ సందర్భంగా టిడిపి పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరం మరియు భారీగా కేక్ కటింగ్ అనంతరం విచ్చేసినటువంటి వారికి మధ్యాహ్నం భోజన సదుపాయం కూడా ఏర్పాటు చేశామని తెలియజేస్తూ రైల్వేకోడూరు నియోజకవర్గ ప్రజల తరఫున ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు తరపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# కూచివారిపల్లిలో స్వచ్ఛ ఆంధ్రా...స్వర్ణ ఆంధ్రా

రాజంపేట జూన్ 20(మనం న్యూస్) రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశానుసారం "ప్లాస్టిక్ ను నిషేదిద్దాం" అనే కార్యక్రమంలో భాగంగా కూచివారిపల్లి పంచాయతీ బియస్ హాల్ ఏరియాలో రాజంపేట రూరల్ టీడీపీ మండల అధ్యక్షులు మేడికొండు రవికుమార్ నాయుడు గారి ఆధ్వర్యంలో యంపిడిఓ ,ఏపిఓ,ఇతర అధికారులు మరియు బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు,సింగిల్ విండో చైర్మన్ మణినాయుడు,టీడీపీ సీనియర్ నాయకులు బాపనయ్య నాయుడు,కమ్మ సంఘం అధ్యక్షులు శివ నారాయణ చౌదరి,చెరువు సంఘం అధ్యక్షులు నాగినేని నాగేశ్వర్ నాయుడు,క్లస్టర్ ఇంచార్జి దగ్గుపాటి వెంకటేశ్వర్లు,దాసరి కళాధర్,కరణం శివశంకర్ నాయుడు,మేడికొండు వెంకటేష్, శ్రీనివాస రాజు, చల్లా సుధాకర్, దామోదర్ ఆచారి,షేక్ సిద్ధిక్ మరియు కూటమి నాయకులు,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# సర్ కార్యక్రమం పై సమీక్ష సమావేశంలో తల్లెం భరత్ కుమార్ రెడ్డి



రైల్వేకోడూరు, జూన్ 20, మనం న్యూస్
తిరుపతి జిల్లా రైల్వే కోడూరు పట్టణ పరిధిలోని స్థానిక ఎమ్మార్వో కార్యాలయం నందు సర్ కార్యక్రమంపై ఈ ఆర్ వో ఆధ్వర్యంలో అన్ని పార్టీల నాయకులతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వైసిపి పార్టీ తరఫున రాయలసీమ జోన్ బూత్ కమిటీ అధ్యక్షులుతల్లెం భరత్ కుమార్ రెడ్డి,వైసీపీ పట్టణ కన్వీనర్ సి హెచ్ రమేష్ బాబు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తల్లం భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైల్వే కోడూరు నియోజకవర్గం లో రెండు లక్షల 3000 ఓట్లు ఉన్నాయని, 252 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ప్రవాసుల ఓట్లు 18500 ఉన్నాయని తెలియజేస్తూ, ఇతర జిల్లాలు, ఇతర ప్రాంతాలు, ఇతర రాష్ట్రాల నుంచి జీవనోపాధి కొరకు ఇక్కడ ఎక్కువ అరటి బొప్పాయి సాగు నిమిత్తం ఇక్కడ జీవన ఉపాధి కోసం వచ్చినటువంటి స్థిర నివాసం ఉన్నటువంటి ఇతర ప్రాంతాలవారు చాలామంది ఉన్నారని వారి మ్యాపింగ్ వల ప్రాంతంలో ఉండడం వల్ల చాలా ఇబ్బందికి గురవుతున్న పరిస్థితి ఏర్పడిందని వారి ఇష్టం మేరకు స్థిర నివాసం ఉన్నచోట ఉండేవిధంగా చర్యలు చేపట్టాలని, అంతేకాకుండా మంగంపేట ప్రాంతంలో ఇతర జిల్లాల నుంచి వచ్చిన వారు గత 24 సంవత్సరాలుగా ఇక్కడ నివాసం ఉండే వారికి ఓటు హక్కు ఉంది.వాళ్ళ అందరికీ 2002 సం. లో మ్యాపింగ్ చేయలేదు.మ్యాపింగ్ చేసి ఓటు హక్కు ఇక్కడ కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. పోలింగ్ కేంద్రాలను జిల్లా విభజనలో భాగంగా మార్చే ప్రక్రియలో ఈ ఆర్ ఓ ద్వారా పార్టీల నాయకులకు ఖచ్చితమైన సమాచారం ఇవ్వాలని తెలియజేస్తూ, ఏమనేషన్ పత్రాలు ప్రతి ఒక్క ఓటరుకు చేరే విధంగా కృషి చేయాలని, అంతేకాకుండా ఇతర ఊర్లలో పెళ్లి చేసుకుని రైల్వేకోడూరు నియోజకవర్గంలో నివాసం ఉంటున్న కొత్తవారికి సంబంధించిన పత్రాలను మీ ద్వారానే సరఫరా చేయాలని కోరారు.
అంతే కాకుండా ప్రవాసాంధ్ర వాసులకు ఓటు హక్కు కోసం ఫారం 6ూా పత్రాలను బిఎల్ఎ బిఎల్ఓ ల ద్వారా పంపిణీ చేయాలని కోరారు.సర్ కార్యక్రమంలో భాగంగా బిఎల్ఎ బిఎల్ఓ లకుఈ ఆర్వో ద్వారా స్పష్టమైన ఆదేశాలు దిశా నిర్దేశం చేసి ఓటరుకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన కు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి మారే సుకుమార్, వార్డు మెంబర్ శంకరయ్య, శ్రీను మరియు ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అన్నదాతల ఖాతాల్లోకి సంక్షేమ కానుక..




ప్రొద్దుటూరు జూన్ 20 మనం న్యూస్: అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్' నిధులను విడుదల చేసిన కూటమి ప్రభుత్వం. రైతులకు పెట్టుబడి భారం తగ్గించి,వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' పథకం తొలి విడత సాయాన్ని ప్రభుత్వం నేడు విడుదల చేసింది. ప్రొద్దుటూరు నియోజకవర్గం లోని వీూణూ కార్యాలయం నందు నిర్వహించిన "అన్నదాత సుఖీభవ--పీఎం కిసాన్" నిధుల విడుదల కార్యక్రమంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పాల్గొన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని రైతులకు 10,201 మంది లబ్ధిదారులకు 6 కోట్ల 95 లక్షల రూపాయలు అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ నిధులు రైతుల ఖాతాలలో జమ కావడం జరిగింది. రైతు సంక్షేమం,వ్యవసాయాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొంటూ,రైతు కుటుంబాల ఆర్థిక బలోపేతానికి ఇటువంటి పథకాలు ఎంతో దోహదపడుతున్నాయని తెలిపారు.

అన్నదాత సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని,రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ాూణ అనిత ాూూ లు వరహరి రామకృష్ణారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పట్నం లక్ష్మణ్ కుమార్ రాజుపాలెం మండలం,ప్రొద్దుటూరు మండలం రైతులు పాల్గొన్నారు.

# వనిపెంట కెవికెలో పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ నిధుల కార్యక్రమం

వనిపెంట, జూన్ 20, మనం న్యూస్: వనిపెంటలోని కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె)లో 23వ విడత ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి, 4వ విడత అన్నదాత సుఖీభవ నిధుల విడుదల కార్యక్రమాన్ని శనివారం లైవ్ టెలికాస్ట్ ద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా "బేటీ బచావో అభియాన్" కార్యక్రమాన్ని కూడా చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్క్‌ఫెడ్ చైర్మన్ వి. శశి భూషణ్ రెడ్డి హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న పీఎం కిసాన్ సమ్మాన్ నిధులు, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు ఆర్థిక భరోసా కలుగుతోందని తెలిపారు. వైఎస్సార్ జిల్లాలో రైతులకు రూ.145.75 కోట్ల నిధులు విడుదలైనట్లు వెల్లడించారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతిష్ఠాత్మక పథకాలైన డిజిటల్ అగ్రికల్చర్ మిషన్,



ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన గురించి రైతులకు వివరించారు.వ్యవసాయ శాఖ సంచాలకులు ఎం. కృష్ణమూర్తి మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం కింద మైదుకూరు నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి రైతుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.5,000 ఆర్థిక సహాయం అందజేస్తోందని తెలిపారు. కెవికె వనిపెంట సీనియర్ శాస్త్రవేత్త, అధిపతి డాక్టర్ ఎం. బాలకృష్ణ మాట్లాడుతూ పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కార్యక్రమం ఉద్దేశాలు, పొలం సంరక్షణ, సమతుల్య ఎరువుల వినియోగం, సహజ వ్యవసాయం ప్రాముఖ్యతపై రైతులకు అవగాహన కల్పించారు.అనంతరం వ్యవసాయ శాఖ అధికారులు 34,173 మంది రైతులకు సంబంధించిన రూ.23.21 కోట్ల మెగా చెక్కును సభాపూర్వకంగా విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో బీపీ ప్రతాప్ రెడ్డి, బాల నరసింహారెడ్డి, ఇస్మాయిల్, శ్రీ విద్యారాణి, డాక్టర్ బి.ఎస్. కాంతిశ్రీ, డాక్టర్ ఎస్. ఫిరోజ్ హుస్సేన్, కెవికె శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొన్నారు. సహజ వ్యవసాయ పద్ధతులు, కషాయాలు, జీవ ద్రావణాల వినియోగంపై రైతులకు వివరించారు. సుమారు 159 మంది రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

ముద్దనూరు జూన్, 19, (మనం న్యూస్): పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన సంపూర్ణ ఆరోగ్యం, ప్రమాదకరమైన విష జ్వరాల బారిన నుండి రక్షణ పొందవచ్చునని, పచ్చని వాతావరణంలో గడపడం వలన మనసుకు ప్రశాంతత లభిస్తుందని స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మండల అధికారులు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ నగేష్ బాబు ఎస్ఐ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో స్టేషన్ పరిసరాలను పరిశుభ్రపరిచారు. ప్రాథమిక వైద్యశాల ఆవరణలో ఎంపీడీవో రాధాకృష్ణ వేణి ఆధ్వర్యంలో వైద్యాధికారులు డా. కరిష్మా,సిహెచ్ఓ ప్రసాద్ యాదవ్ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో వైద్యశాల పరిసరాలను పరిశుభ్రపరిచి తగు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## " మూలాన పడ్డ "సమాచార హక్కు " చట్టం "

**- కడప డిపివో కార్యాలయంలో దుస్తుతి**




పెనగలూరు(జూన్ 20), మనంన్యూస్: కడప జిల్లా పంచాయతీ కార్యాలయంలో సమాచారం హక్కు చట్టం - 2005 మూలాన పడింది. జిల్లా పంచాయతీ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం పై నిర్లక్ష్యం రాజ్యమేలుతోంది. అధికారులు చట్ట ప్రకారంగ పిఐవో, అప్పిలేటు అధికారి వివరాలు పూర్తిగా తప్పుగా ఉన్నప్పటికీ పట్టించుకునే నాథుడే లేడు. అప్పిలేటు అథారిటీ అధికారి గ డిపివో వెంకట సుబ్బయ్య ఉన్నారు. కానీ సమాచార హక్కు చిత్ర పటంలో గతంలో పని చేసిన డిపివో ప్రభాకర్ రెడ్డి పేరు ఉండటం విశేషం. సమాచార హక్కు చట్టం ద్వారా ఎవరైనా ధరఖాస్తు చేసుకున్నా కూడా వారికి సరైన సమాధానం ఇవ్వకుండా నేరుగా ఆఫీస్ కు రావాలని హుకుం జారీ చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని తీవ్ర స్థాయి విమర్శలు ఉన్నాయి. ఈ కార్యాలయంలో ఓ అధికారి చాలా సంవత్సరాలు గ తిష్ట వేసుకుని కూర్చొని రాజకీయాలు చేస్తూ సిబ్బందిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని పెద్ద ఆరోపణలు వినిపిస్తున్నాయి. డిజిటల్ అసిస్టెంట్ నుండి పంచాయతీ కార్యదర్శులుగ ఇచ్చే ప్రమోషన్ లల్లో కూడా ఆ అధికారి కలుగ చేసుకుని పెద్ద ఎత్తున గోల్ మాల్ చేసి అర్హత లేని వారికి పంచాయతీ కార్యదర్సులుగ ప్రమోషన్ లు ఇచ్చినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు.

## చావిడిలో కొలువుతీరిన పీర్లు



ముద్దనూరు, జూన్, 20, (మనం న్యూస్): మతాలకతీతంగా నిర్వహించే పీర్ల పండుగ వేడుకలను ముద్దనూరు పట్టణంలో ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు . మొహరం సందర్భంగా 24వ తేదీ నుంచి 27వ తేదీ వరకు సాంప్రదాయ పద్ధతిలో పీర్ల ఊరేగింపు కార్యక్రమాలను చేపడుతున్నట్లు వివరించారు. కమిటీ సభ్యుల వివరాల మేరకు 24వ తేదీ చిన్న సరిగట్లు, 25వ తేదీ పూలమాలలతో పెద్ద సరిగట్టు పట్టణంలో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించును. 26వ తేదీ విడుదినం సందర్భంగా సాయంత్రం పీర్ల చావిడి సమీపంలో (ఫేమస్ బ్రదర్స్ )అబ్దుల్ ఖాదర్ ఆధ్వర్యంలో వందలాది భక్తులకు చదివింపులు నిర్వహించి పీర్లను ఊరేగింపుగా చావిడిలోకి తీసుకువెళ్లి గుండం కాల్చే కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. 27వ తేదీ తెల్లవారుజామున ప్రత్యేక ప్రార్ధనలు అనంతరం పీర్లను గుండంలోకి దిగు కార్యక్రమం చేపట్టి పీర్లు ఏటికి. (మక్కా) పోయే కార్యక్రమం జరుగుతుంది. ఈ ప్రార్థన కార్యక్రమాలకు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలని కోరారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ఉత్తమ ఆరోగ్యం

**- ఎంపీడివో విజయారావు -**




పెనగలూరు( జూన్ 20),మనం న్యూస్ :పరిసరాల పరిశుభ్రత తోనే ప్రజలు మంచి ఆరోగ్యంగా ఉంటారని ఎంపీడివో విజయారావు, ఈవోపిఆర్డీ శ్రీకాంత్ తెలిపారు. శనివారం ఉదయం నెలలో 3వ శనివారం సందర్భంగా పెనగలూరు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛరథం పై అవగాహనా కార్యక్రమం నిర్వహించి అనంతరం ర్యాలీ చేసారు. పల్లంపాడు అరుంధతి వాడ లో మండలం పరిషత్ నిధుల రూ.4 లక్షలు తో 100 మీటర్ ల రోడ్ నిర్మాణం చేపట్టే క్రమంలో రోడ్డు ను పరిశీలించారు. పల్లంపాడు ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ పాఠశాల ల తనిఖీ చేశారు. నడిమి సిద్దవరం లో స్వచ్ఛ రథం తనిఖీ చేసారు. కొండూరు సచివాలయాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి సురేష్ పాల్గొన్నారు.

# అక్రమ మద్యం విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులు అరెస్ట్

## ఎక్సైజ్ సిఐ రాజశేఖర్

సిద్ధవటం జూన్ 20(మనం న్యూస్) : ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పరిధిలోని అట్లూరు, ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాల్లో అక్రమ మద్యం విక్రయిస్తే చర్యలు తప్పవని ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ హెచ్చరించారు మండల కేంద్రమైన సిద్ధవటం ప్రొహిబిషన్ ఎక్సైజ్ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ ఉన్నత అధికారుల ఆదేశాల ప్రకారం గత 4 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మూలపల్లి జ్యోతి గ్రామాలలో అక్రమ మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో దాడులు నిర్వహించి ముగ్గురు విక్రయ దారులను అరెస్టు చేశామని వారి వద్ద 18 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు వాటి విలువ 1800 రూ ఉంటుందని తెలిపారు అదేవిధంగా బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగుతున్న కొంతమంది వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగింది తెలిపారు పలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గంజాయి మరియు ఇతర నార్కోటిక్ డ్రగ్స్ వల్ల కలిగే దుష్ప లి తాల పై అవగాహన సదస్సు ఏర్పాటుచేసి విద్యార్థులకు తెలపడం జరిగిందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఐ నారాయణ సిబ్బంది పాల్గొన్నారు

# సముదాయ ఆలయాల ఈఓ కార్యాలయం తరలింపు

## ఒంటిమిట్ట మృకుండాశ్రమంలో సేవలు

ఒంటిమిట్ట జూన్20(మనంన్యూస్): సిద్ధవటం మండలంలోని నిత్యపూజ స్వామి ఆలయం,సిద్దవటం లోని రంగనాయకస్వామి ఆలయం, వెంకటాయపల్లెలో ఉన్న అంబాపురి పార్వతీశ్వరస్వామి ఆలయం, ఒంటిమిట్ట మండలం సాలాబాదులోని కూటాలమ్మ, మృకుండ మల్లేశ్వరస్వామి ఆలయం సముదాయ దేవస్థానాలు గతంలో ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి ఆలయ పరిధిలో ఉండేవి.2015 లో ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయం టిటిడి లో విలీనం చేశారు. దేవాదాయ దర్మాదాయ శాఖ పరిధిలో నడుస్తున్న ఈ గ్రూపు ఆలయాలకు ఈఓ కార్యాలయం కడప లో అద్దె భవనంలో నిర్వహిస్తుండగా భక్తులనుంచి విమర్శలు రావడం జరిగింది ఎట్టకేలకు దేవాదాయ దర్మాదాయ శాఖ అధికారులు స్పందించి ఈవో కార్యాలయం ను జూన్ 20 వ తేదీ నుంచి ఒంటిమిట్ట మండలం మృకుండ మల్లేశ్వర స్వామి దేవస్థానము నందు పరిపాలన కొనసాగించారు.ఆలయ ఈవో సురేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సముదాయ ఆలయాల ఈవో కార్యాలయం కడప నుండి ఒంటిమిట్ట మృకుండ మల్లేశ్వర స్వామి ఆలయంలోకి మార్చడం జరిగిందని తెలిపారు.రెండు మండలాల భక్తులు,అర్చకులు,ఆలయ కమిటీలు, కౌలుదారులు అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈఓ కార్యాలయం తరలింపు పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన మండల టిడిపి అధ్యక్షులు



వీరబల్లి (మనం న్యూస్) : మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రం-4 లో శనివారం మధ్యాహ్నం చిన్నారులకు అందించే పోషకాహారాన్ని మండల టిడిపి అధ్యక్షులు ఎం భానుగోపాల్ రాజు పరిశీలించి, వారితో పాటు కలిసి స్వీకరించడం జరిగింది. చిన్నారులతో సరదాగా ముచ్చటించి వారికి చాక్లెట్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రానికి పక్కా భవనం మంజూరు చేయాలని అంగన్వాడీ సిబ్బంది కోరారు. స్థలం సమస్య పరిష్కారమైతే ఈ కేంద్రానికి సొంత భవనం సమకూర్చుకునేందుకు అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు నరేంద్ర తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రం సందర్శించిన టీడీపీ మండల అధ్యక్షులు మేడికొండు రవికుమార్

రాజంపేట జూన్ 20(మనంన్యూస్): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం కూచివారిపల్లి పంచాయతీ డిబిఎన్ పల్లె అంగన్వాడీ కేంద్రంలో రాజంపేట రూరల్ టీడీపీ మండల అధ్యక్షులు మేడికొండు రవికుమార్ నాయుడు గారి ఆధ్వర్యంలో పిల్లలకు నాణ్యమైన భోజనం పెడుతున్నారా లేదా అనే విషయాలను పరిశీలించడం జరిగింది ఈ కార్యక్రమంలో యంపిడిఓ ,ఏపిఓ,ఇతర అధికారులు మరియు బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు,సింగిల్ విండో చైర్మన్ మణినాయుడు,టీడీపీ సీనియర్ నాయకులు బాపనయ్య నాయుడు,మాజీ టీడీపీ మండల అధ్యక్షులు కోవూరు సుబ్రమణ్యం నాయుడు,కమ్మ సంఘం అధ్యక్షులు శివ నారాయణ చౌదరి,చెరువు సంఘం అధ్యక్షులు నాగినేని నాగేశ్వర్ నాయుడు,క్లస్టర్ ఇంచార్జి దగ్గుపాటి వెంకటేశ్వర్లు, దాసరి కళాధర్,మేడికొండు వెంకటేష్, శ్రీనివాస రాజు, చల్లా సుధాకర్, దామోదర్ ఆచారి,షేక్ సిద్దిక్ మరియు కూటమి నాయకులు, అంగన్వాడీ సిబ్బంది,పంచాయతీ ఉద్యోగులు పాల్గొన్నారు.



# అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నిధులు మొదటి విడత నిధులు విడుదల

## కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ముక్కా రూపానంద రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ జయప్రకాష్, ఏఎంసీ చైర్మన్ వరలక్ష్మి






రైల్వే కోడూరు, జూన్ 20, మనం న్యూస్ : తిరుపతి జిల్లా రైల్వే కోడూరు పట్టణ పరిధి లోని ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం రైతులకు అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ యోజన 2026 సంవత్సరానికి సంబంధించి పథకాల కింద తొలి విడతగా రైల్వే కోడూరు నియోజకవర్గనికి రూ.16 కోట్లు 26 లక్షల నిధులను కూటమి ప్రభుత్వం విడుదల చేసిన శుభ సందర్భంగా రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్, కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మొదటగా కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రైతుల ప్రదర్శనను ఆయన సందర్శించి పరిశీలించారు. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికతలు, కొత్త పద్ధతులు రైతులకు మరింత ప్రయోజనం చేకూరుస్తాయని తెలిపారు. అనంతరం రైల్వే కోడూరు నియోజకవర్గంలోని రైతులకు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ యోజన పథకం కింద విడుదలైన నిధుల చెక్కును సంబంధిత అధికారులకు, రైతులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నాయకత్వంలో రైతు సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రైతుల అభ్యున్నతికి మరిన్ని కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు.రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతుల ఆర్థికాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన మరియు వ్యవసాయ శాఖ అధికారులు మరియు ఎన్ డి ఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి

## రాష్ట్ర కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి విద్యా హక్కు చట్టాన్ని సవరించాలి



పుల్లంపేట జూన్ 20 (మనంన్యూస్): సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని, అందుకోసం కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి విద్యా హక్కు చట్టం సవరించే విధంగా కృషి చేయాలి అని రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర కన్వీనర్ బుదారపు నరేంద్రనాథ్ ఒక ప్రకటనలో కోరారు.


ఎందుకనగా 2009 నుండి 2009 రైట్ టు ఎడ్యుకేషనల్ యాక్ట్ వచ్చేనాటివరకు ఎక్కడా కూడా టెట్ ప్రస్తావన లేదు. అలా కాకుండా ఈరోజు ఉన్నట్టుండి "ఉరుము ఉరిమి మంగళం మీద పడినట్టు" అందరిని టెట్ రాయమంటడం సమంజసం కాదు అని ఆయన అన్నారు. 50 సంవత్సరాలు దాటిన ప్రతి ఉపాధ్యాయుడు కూడా కుటుంబ బాధ్యతలతో మరియు సైకాలజీ ప్రకారం 40 సంవత్సరములు దాటితే మతిమరుపు ఆటోమేటిక్ గా వస్తుందన్నారు. 50సంవత్సరాలు వయసులో ఆన్‌లైన్ విధానంలో టెస్ట్ అంటే తెలియని వాళ్లు పరీక్ష రాయడం కష్టమని ఆయన తెలియజేశారు. అంతేకాకుండా అనేక వ్యాధులతో, రుగ్మతలతో అనగా బీపీ, షుగర్ లాంటి వ్యాధులతో ఉన్నవారిని టెట్ రాయాలనడం సమంజసం కాదని ఆయన అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి టెట్‌ను సీనియర్ ఉపాధ్యాయుల కు లేకుండా రద్దు చేయించాలి అని ఆయన కోరారు.

# వనిపెంటలో విజిలెన్స్ అధికారుల తనిఖీలు రూ.1.47లక్షల విలువైన ఎరువులు జప్తు



మైదుకూరు, జూన్ 20, మనం న్యూస్: కడప ఆర్‌వీఈఓ ఆదేశాల మేరకు శనివారం మైదుకూరు మండలం వనిపెంట గ్రామంలోని ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర ట్రేడర్స్ మరియు న్యూ శ్రీ లక్ష్మీ నరసింహ ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణాలను పరిశీలించి, ఎరువుల లైసెన్సులు, బిల్ బుక్స్, ఇన్వాయిసులను తనిఖీ చేశారు.న్యూ శ్రీ లక్ష్మీ నరసింహ ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణంలో అక్రమంగా నిల్వ ఉంచిన 159 బస్తాల యూరియా, 40 బస్తాల 10:26:26 ఎరువును గుర్తించి జప్తు చేశారు. వీటి విలువ రూ.98,294గా అధికారులు తెలిపారు. అదేవిధంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర ట్రేడర్స్‌లో లైసెన్సులో పొందుపరచని గోదాములో నిల్వ ఉంచిన రూ.48,818 విలువైన 123 బస్తాల యూరియా, 9 బస్తాల 8:21:21 ఎరువులను జప్తు చేశారు.


ఎరువులను అక్రమంగా నిల్వ ఉంచడం, అధిక ధరలకు విక్రయించడం లేదా సరైన గుర్తింపు లేకుండా కొనుగోలు చేయడం వంటి చర్యలకు పాల్పడే డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ అధికారులు హెచ్చరించారు.ఈ తనిఖీలలో మండల వ్యవసాయ అధికారి ఎస్. శివశంకర్ రెడ్డి, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు జి. లక్ష్మణ్ కుమార్, ఏ. హరినారాయణ పాల్గొన్నారు.



# మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి

ప్రొద్దుటూరు జూన్ 20 మనం న్యూస్: ప్రొద్దుటూరు మండలం పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీ నందు వీణా కార్యాలయం నందు మండలం ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి . ఎమ్మెల్యే మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్ కింద మంజూరైన రూ.6 కోట్ల తాగునీటి పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.ఆవాస్ ప్లస్ పథకం కింద ప్రతిపాదించిన 3,200 ఇండ్లను త్వరగా మంజూరు చేయించాలని అధికారులను కోరారు.అంగన్‌వాడీ కేంద్రాల్లో కూడా స్మార్ట్ కిచెన్ విధానాన్ని అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అమృత్‌నగర్ ఉర్దూ పాఠశాలకు నూతన భవనం నిర్మాణం కోసం స్థలాన్ని గుర్తించి చర్యలు చేపట్టాలని కోరారు.లింగాపురం-తాళ్లమాపురం మార్గంలో విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు.మైలవరం కాలువ కింద మంజూరైన పనులకు సంబంధించిన సెటర్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఇంజనీర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వీణా సూర్యనారాయణ రెడ్డి MRO ఉదయ భాస్కర్ రాజు మండాలధ్యక్షుడు,అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మైదుకూరు తొలి మున్సిపల్ వైస్ చైర్మన్ సోద్దల పెద్ద గుర్రప్ప మృతి



మైదుకూరు, జూన్ 20, ప్రభాతవార్త: మైదుకూరు మున్సిపాలిటీ తొలి వైస్ చైర్మన్, సీనియర్ రాజకీయ నాయకుడు సోద్దల పెద్ద గుర్రప్ప (78) శనివారం సాయంత్రం అనారోగ్య కారణంగా కన్నుమూశారు. ఆయన మృతితో మైదుకూరు రాజకీయ వర్గాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. మైదుకూరు రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న పెద్ద గుర్రప్ప బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుండి పనిచేస్తూ సామాన్య ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నారు. రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్న ఆయన, ప్రజాసేవనే లక్ష్యంగా సేవలందించారు.పేద ప్రజలకు తన శక్తి మేరకు సహాయం చేస్తూ, అవసరమైన వారికి అండగా నిలుస్తూ ప్రజల ఆదరణ పొందారు. నిరాడంబర జీవనం, సేవాభావం, ప్రజలతో మమేకమయ్యే తత్వం కారణంగా ఆయన అన్ని వర్గాల ప్రజలకు చేరువయ్యారు.పెద్ద గుర్రప్ప మృతి పట్ల పలువురు రాజకీయ, సామాజిక నాయకులు, ప్రజాప్రతినిధులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# రాయచోటిలో రాముడన్న ,జన ప్రభంజనం

**మంత్రి మండిపల్లి పై కొమరా, ప్రశంసల జల్లు**



ఒంటిమిట్ట జూన్ 20 (మనం న్యూస్ (మనం న్యూస్) తెలుగుదేశం పార్టీ రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాయచోటి పట్టణ పురవీధుల్లో ఇసుక వేస్తే రాలనంతగా జన ప్రభంజనం తెలుగుదేశం నాదాలతో పోరెత్తించారని రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య తెలిపారు. అట్టడుగు స్థాయిలో ఉన్న వారికి సైతం అందుబాటులో ఉంటూ వారి ప్రతి సమస్యలో నేనున్నానంటూ ఒక నూతన ఒరవడిని మంత్రి రాంప్రసాద్ రెడ్డి సృష్టించారని దాని ఫలితం నేడు రోడ్లపై జన ప్రభంజనంగా మారిందని కొమరా వెంకట నరసయ్య మంత్రి మండిపల్లి పై ప్రశంసలు కురిపించారు. అందరికీ నేనున్నాడంటూ మంత్రి రాముడన్న ఇస్తున్న భరోసా రాయచోటి తెలుగుదేశం పార్టీలో నాయకులకు కార్యకర్తలకు సమస్యల పరిష్కారం కోసం వచ్చే సామాన్య ప్రజలకు తమకు రాముడన్న అండ ఉందన్న ఆత్మవిశ్వాసం పెంచిందన్నారు. తెలుగుదేశం పార్టీకి ఇదొక సానుకూల అనుకూల అంశమని అన్నారు. రెండేళ్లలో రాయచోటి నియోజకవర్గంలో గత 20 సంవత్సరాలుగా పరిష్కారం కానీ ఎన్నో సమస్యలను ఈ రెండేళ్లలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి పరిష్కరించడం కారణంగా నియోజవర్గ వ్యాప్తంగా పార్టీకి మంత్రికి సానుకూల స్పందన ప్రజల నుంచి ఎదురవుతోందని వెంకట నరసయ్య అన్నారు. మారుమూల గ్రామాలకు బీటీ రోడ్లు దాదాపు అన్ని గ్రామాల్లో సిసి రోడ్లు వేయడంతో ముఖ్యంగా గ్రామీణ ప్రజలలో మంత్రి చిత్తశుద్ధిపై గట్టి నమ్మకం ఏర్పడింది అన్నారు. శనివారం రాయచోటి పట్టణంలో జరిగిన భారీ ర్యాలీ మునుపెన్నడు జరగలేదని, ఉమ్మడి కడప జిల్లాలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి నిర్వహించిన విజయోత్సవ ర్యాలీ జన ప్రభంజనంతో మారుమోగి పోయిందని మంత్రిపై ప్రకట నరసయ్య ప్రశంసలు జల్లు కురిపించారు.

# రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమంలో ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి




ప్రొద్దుటూరు జూన్ 20 మనం న్యూస్: ప్రొద్దుటూరు మండల పరిధిలోని కామనూరు పశువైద్య ఆసుపత్రి నందు పశు కేంద్రీకృత విధానం ద్వారా పశువును చూడి కట్టించే విధానం రైతుల అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఎమ్మెల్యే మాట్లాడుతూ పశు కేంద్రీకృత విధానంతో రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఈ విధానంతో పాడి పశువులు ఈనిన తర్వాత సకాలంలో ఎదకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని మరియు ప్రతి పశువు ఏడాదికి ఒక దూడను ఉత్పత్తి చేసేలా కార్యచరణ రూపొందించాలని సూచించడం జరిగింది. అలాగే ప్రభుత్వము సబ్సిడీ ద్వారా సరఫరా చేస్తున్న లింగ నిర్ధారణ వీర్యము వినియోగించుకుని అధిక దూడలు పొందాలని రైతులకు సూచించారు. తద్వారా పాల ఉత్పత్తి దూడల ఉత్పత్తి పెరిగి రైతుల ఆదాయం గణనీయంగా పెరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ముఖ్య డాక్టర్లు పాల్గొన్నారు

# నెల్లూరులో కూటమి విజయోత్సవ సమరభేరి

**అభివృద్ధి, సంక్షేమ ప్రగతిని వివరించిన మంత్రి నారాయణ – వైసీపీ రాక్షస పాలన టు కూటమి సుపరిపాలన**

**మంత్రి నారాయణ సంచలన వ్యాఖ్యలు – సైకో నాయకత్వం లోని గొడ్డలి పార్టీ రాజధానిని వ్యతిరేకించింది**

**చంద్రబాబు విజన్‌తో ఏపీలో పెట్టుబడుల జాతర – పదవి ముఖ్యం కాదు.. ప్రజాసేవే ముఖ్యం**

**కోట్లాది రూపాయల సొంత నిధులతో నెల్లూరును నంబర్–1 చేస్తున్న నారాయణ**



నెల్లూరు మనంన్యూస్: మైపాడు గేట్ సెంటర్‌లోని కేపీఆర్ మండపం వేదికగా శనివారం జరిగిన కూటమి రెండేళ్ళ నమ్మకం–అభివృద్ధి సంక్షేమ విజయోత్సవ సభ భారీ జనసందోహంతో ప్రజా జాతరను తలపించింది. వైఎస్ఆర్సీపీ ఐదేళ్ల రాక్షస పాలనలో రాష్ట్రఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నమై, పారిశ్రామికవేత్తలు భయపడి పారిపోతే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అపార అనుభవం, ఐటీ మంత్రి లోకేష్ అద్భుత విజన్‌తో దేశంలోకి వచ్చిన మొత్తం పెట్టుబడుల్లో ఏకంగా 25శాతాన్ని ఏపీకి రాబట్టి సుపరిపాలన అందిస్తున్నారని కూటమి నేతలు చాటిచెప్పారు. గత ప్రభుత్వం వదిలి వెళ్లిన లక్షల కోట్ల అప్పుల ను చెల్లిస్తూ,నాడు వైసీపీ నేతలు కక్షగట్టి ఆపేసిన అభివృద్ధి పనులన్నింటినీ కూటమి ప్రభుత్వం పునఃప్రారంభించిందని, రాష్ట్రంలో 65 లక్షల మందికి 34 వేల కోట్లతో పింఛన్లు, 67 లక్షల మందికి తల్లికి వందనం (ఒకే ఇంట్లో ఐదుగురు పిల్లలకు ఈ పథకం అందడం విశేషం), ఉచిత బస్సు, 3 ఉచిత సిలిండర్లు, రైతులకు ఏడాదికి 20 వేల పెట్టుబడి సాయం లాంటి సూపర్ సిక్స్ హామీలను నెరవేరుస్తూ అభివృద్ధి–సంక్షేమమే రెండు కళ్ళుగా కూటమి దూసుకుపోతోందని ప్రకటించారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణంపై నాడు జగన్ ప్రభుత్వం విషం చిమ్మిందని విమర్శించారు. దేశంలో ఎక్కడా వాడని అత్యాధునిక టెక్నాలజీతో 60,000 కోట్లతో రాజధాని పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. 2028 ఆగస్టు నాటికి అమరావతిని పూర్తి చేసి తీరుతామని, అలాగే రాబోయే పుష్కరాల లోపు పోలవరాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. పార్లమెంట్‌లో అన్ని పార్టీలు అమరావతి బిల్లుకు మద్దతిస్తే, సైకో నాయకత్వంలోని 'గొడ్డలి పార్టీ మాత్రమే వ్యతిరేకించిందని దుయ్యబట్టారు. నెల్లూరు సిటీ పరిధిలో భగత్ సింగ్ కాలనీలోని 20 ఏళ్ల నాటి దీర్ఘకాలిక సమస్యను పరిష్కరించి 1400 కుటుంబాలకు శాశ్వత ఇంటిపట్టాలు ఇప్పించామని, సింహపురిని రాష్ట్రంలోనే నంబర్ వన్ మోడల్ సిటీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమన్నారు. కార్పొరేషన్ పరిధిలోని పేద విద్యార్థుల కోసం సొంతంగా 8,000 సైకిళ్లను సిద్ధం చేసి యువనేత లోకేష్ చేతులమీదుగా పంపిణీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. అలాగే, 800 కోట్లతో అమృత్ 2.0 పనులు, 550కోట్లతో ఇంటింటికీ కుళాయిలు, స్మార్ట్ స్ట్రీట్ వ్యాపారులకు ఒక్కొక్కరికి 1 లక్ష చొప్పున చేసిన ఆర్థిక సాయాన్ని గుర్తుచేస్తూ.. వైసీపీ ఎన్ని కుట్రలు చేసినా వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. తనకు 72,400 ఓట్ల భారీ మెజారిటీ ఇచ్చిన సిటీ ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. అభివృద్ధి అంటే నారాయణ–నారా యణ అంటే అభివృద్ధి అంటూ కూటమి నేతలు,నగర మేయర్ సుజాతా అశోక్,నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మంత్రి నారాయణపై ప్రశంసల వర్షం కురిపించారు. అధికార పదవులతో సంబంధం లేకుండా మంత్రి నారా యణ కోట్లాది రూపాయల సొంత నిధులను సిటీలోని పేదలు, కార్యకర్తల కోసం ఖర్చు చేస్తున్నారని కొనియా డారు. 200 కోట్లతో దాతల సహకారంతో 15 ప్రభుత్వ హైస్కూళ్ల ఆధునికీకరణతో పాటు, విఆర్సీ బస్సుల మెయింటెనెన్స్ కోసం నారాయణ గ్రూప్ నుంచి నెలకు 6.80 లక్షల కేటాయిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమీషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్‌యాదవ్, జనసేన నేత చిట్టమూరు ప్రవీణ్ కుమార్‌రెడ్డి, సుజయ్ బాబు, నూనె మల్లికార్జున యాదవ్, గుణుకుల కిషోర్, బీజేపీ నేతలు వంశీ,రాజేశ్వరి,మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ.మాజీ జెడ్పిటిసి విజేతా రెడ్డి,టీడీపీ మహిళా నేత కపిర రేవతి, కూటమి ముఖ్యనేతలు, అధికారులు, కార్పొరేటర్లు, అభిమానులు పాల్గొన్నారు.

# స్వామి అమ్మవార్లను దర్శించుకున్న నీటి సరఫరా శాఖ చీఫ్ ఇంజనీర్

బుచ్చిరెడ్డిపాలెం, మనంన్యూస్: బుచ్చిరెడ్డిపాలెం జొన్నవాడ క్షేత్రం శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం నందు శనివారం గ్రామీణ నీటి సరఫరా శాఖ చీఫ్ ఇంజనీర్ బి హరే రామ్ నాయక్ , సూపరింటెండెంట్ జి విజయ్‌భాస్కర్ శ్రీస్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు అతిథులను ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనం కల్పించారు. ఆలయ అర్చకులు అతిథుల గోత్రనామాలతో శ్రీ స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు జరిపించి, శేష వస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదములు అందజేశారు. అనంతరం అతిథులకు వేద ఆశీర్వచనం అందజేశారు.





# గుర్తుతెలియని వాహనం గేదెను ఢీకొని మృతి

ముద్దనూరు, జూన్, 20, (మనం న్యూస్): కడప తాడిపత్రి ప్రధాన జాతీయ రహదారిలో చెన్నారెడ్డిపల్లె– యామవరం గ్రామాల మధ్య శనివారం జాతీయ రహదారిపై నిండు గర్భంతో ఉన్న ఒక గేదె ను గుర్తుతెలియని వాహనం అతివేగంగా వచ్చి ఢీకొని వెళ్లిపోయిన ఘటన చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు రామవరం గ్రామానికి చెందిన పాడి రైతు లక్ష్మి రంగయ్య కు చెందిన గేదె అని ఇంకో ఒక 20 రోజులు గడిస్తే గేదె జన్మనిచ్చి ఆ పాడి రైతుకు ఎంతో ఆర్థికంగా ఉపయోగపడి ఉండేదని ఇలా ప్రమాద రూపంలో మృతి చెందడంతో రైతు కు ఆర్థికంగా నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం రైతును ఆదుకోవాలని పేర్కొన్నారు .

# అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయండి

**ఎంపీడీవో శ్రీనివాసులు**



చిట్వేల్ , (మనం న్యూస్): అంతర్జాతీయ యోగా దినోత్సవం విజయవంతం చేయాలని చిట్వేల్ మండల ఎంపీడీవో శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జూన్ 21 ఆదివారం ఉదయం 6. గంటల నుండి 7.00 గంటల సమయంలో ప్రతి ఒక్క గ్రామ పంచాయతీ మరియు సచివాలయం పరిధిలోని ప్రతి ఒక్క వెన్యూ నందు ఆ ఆ పంచాయతీ ప్రజలు, ఉద్యోగులు తమ విద్యార్థులుతో కలిసి యోగ కార్యక్రమాలు నిర్వహించాలని ఎంపీడీవో శ్రీనివాసులు తెలియజేశారు. చిట్వేలి మండలంలో యోగా కార్యక్రమం స్థానిక పీఎం శ్రీ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణం నందు ఉదయం 6–00 నుండి 7–00 గంటల సమయంలో నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి అందరూ మండల అధికారులు, ప్రజలు, విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో శ్రీనివాసులు తెలియజేశారు.

# సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలు పంపిణీ చేసిన మండల టిడిపి అధ్యక్షులు




వీరబల్లి (మనం న్యూస్): రైతులకు సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలను శనివారం మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రంలో మండల టిడిపి అధ్యక్షులు ఎం భానుగోపాల్ రాజు పంపిణీ చేశారు. ఐదు కేజీల పశుగ్రాస విత్తనాలు 50 శాతం సబ్సిడీపై 105 రూపాయలకు పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు. రైతులు పశుగ్రాసం కోసం ఈ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# శ్రీ అగస్త్యేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి

ప్రొద్దుటూరు జూన్ 20 మనం న్యూస్: ప్రొద్దుటూరు పట్టణంలోని శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానం నందు చైర్మన్ వంగల నారాయణరెడ్డి ఆహ్వానం మేరకు మహా కుంభాభిషేకం కార్యక్రమంలో భాగంగా స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మహా కుంభాభిషేకం కార్యక్రమంలో భాగంగా శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానానికి విచ్చేసిన కంచి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వారి ఆశీర్వాదం పొందిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. చిత్రంలో ఆలయ జుూ రమణ ఎణూ పట్టణ మాజీ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి దేవస్థాన పాలకమండలి సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

